# ఐగుప్తు

ఈశాన్య ఆఫ్రికా, నైరుతీ ఆసియా కలిసేచోట ఐగుప్తు వుంది. పశ్చిమాసియా (క్రీపూ.1800 -1400) (పేజీ 1858): ఈజిప్టు. సీనాయి (క్రీపూ.1400-1200) ప్రపంచ ప్రసిద్ధిచెందిన నాగరికతా కేంద్రాల్లో క్రీ.పూ.4500 నాటి నుంచే ఐగుప్తు ఒకటి. ఐగుప్తులోని రెండు ప్రధాన ప్రదేశాల్లో ఎక్కువమంది ప్రజలు నివసించేవారు. వీటిల్లో ఒకటి దక్షిణంనుంచి ఉత్తరంవరకు ప్రవహించే నైలునదీతీరం వెంబడివున్న సస్యశ్యామలమైన భూభాగం. ఈ తీరం యించుమించు ఎనిమిదివందల మైళ్ళకు పైగా వ్యాపించివున్న సారవంతమైన ప్రదేశం. మరొకటి ఉత్తరంలో వందమైళ్ళకు పైగా విస్తరించిన పల్లపు ప్రాంతం. దీన్నే నైలు డెల్టా అని పిలుస్తారు. నైలునది జన్మస్థానమైన మధ్యాఫ్రికాలో కురిసే విస్తారమైన వర్షపాతం మూలంగా ప్రతి సంవత్సరం నైలునది గట్లుతెగి పొర్లి ప్రవహిస్తుంది. దీనివల్ల ఈ ప్రాంతంలో పుష్కలంగా పంటలు పండటానికి నీరు సమృద్ధిగా లభిస్తుంది. పాలస్తీనాలోని సిరియాలోను వర్షాభావ పరిస్థితులేర్పడినప్పుడు అక్కడి ప్రజలు ధాన్యం కొరకు పశ్చిమంగా ప్రయాణిస్తూ ఐగుప్తుకు చేరేవారు. ఐగుప్తులో ఆహారం సమృద్ధిగా వుండేది.

నాటి ఐగుప్తుకు చెందిన దేవాలయాలు, (పిరమిడ్లు) నేటికి కూడ నిలిచివున్నాయి. నెపోలియన్ కాలంలో (పద్దెనిమిదవ శతాబ్ధం చివరిభాగం) ఫ్రెంచి పండితులు ‘రొపెట్టా శిల’ అనే ప్రాచీన శిలాఫలకానిన& కనుగొన్నారు. ఈ శిలపై మూడు భాషల్లో (ఐగుప్తు, గ్రీకు భాషలతో సహా) ఒకే విషయం రాసివున్న సంగతిని కనుగొన్నారు. ఈ పంటితులు గ్రీకుభాషాపరిజ్ఞానం ఐగుప్తుభాషలోని రాతలను అర్థం చేసుకోడానికి, ప్రాచీన ఐగుప్తు దస్తావేజులను స్మారకచిహ్నాలను మీది రాతలను అర్థంచేసుకోడానికి వుపకరించింది. ఈ రాతల ఆధారంగా ఐగుప్తు చరిత్రను ఒక క్రమపద్ధతిలో రాజవంశాలవారి విభజించారు.